**జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి., కాకినాడ యొక్క డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట మండలం, మండపేట మున్సిపాలిటీలో సర్వే నెం.457/1 నందు గల ఎకరం 0-33 సెంట్లు స్థలము మరియు అందుగల బిల్డింగులు (షాప్స్ & షెడ్స్) ను బహిరంగ వేలము ద్వారా అమ్ముటకు పొందుపరచిన**

## వేలము షరతులు

1. వేలము వేయబోవు స్థిరాస్తి షెడ్యూలు:

    ఆంధ్రప్రదేశ్, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట మండలం, మండపేట మున్సిపాలిటీలో సర్వే నెం.457/1 నందు ఎకరం 0-33 సెంట్లు స్థలము మరియు అందుగల భవనములు.

    హద్దులు: ఉత్తరం : శ్రీ పి.వెంకన్న గారి భూమి
    దక్షిణం: శ్రీ ఆర్.శ్రీనివాసులు గారి భూమి
    తూర్పు: శ్రీ వి.నారాయణరావు గారి భూమి
    పడమర: N.H. రోడ్డు

2. డాక్యుమెంట్ ప్రకారము సదరు స్థిరాస్తి వైశాల్యం ఎకరం 0-33 సెంట్లు. కాని కొలతల ప్రకారము 1427.50 చ.గజములు.

3. సదరు స్థలము మరియు అందుగల భవనములు (షాపులు మరియు షెడ్డులు) ఎక్కడ ఉన్నది అక్కడే మరియు ఎలాఉన్నది అలా కొనుగోలు చేసుకొనవలసిఉన్నది.

4. సదరు వేలము వేయబడు స్థలములో గల భవనముల యందు గల షాపులు, గోడౌన్స్ లో ప్రస్తుతం అద్దెకు ఉన్న వారితో వచ్చు న్యాయపరమైన వివాదములు మరియు వారిని ఖాళీ చేయించు విషయమై బ్యాంకునకు ఏవిదమైన సంబందములేదు మరియు బ్యాంకు ఎటువంటి బాధ్యత వహించదు. అద్దెకు ఉన్నవారితో సదరు న్యాయపరమైన తగాదాలను మరియు ఖాళీ చేయించుకొను విషయమై వారికి వారే పరిష్కరించుకొనదలచిన వారు మాత్రమే సదరు స్థిరాస్తి కొనుగోలుచేయుటకు వేలములో పాల్గొనవలెను.

5. వేలము వేయబడు స్థలము నందు గల భవనములలో ప్రస్తుతం అద్దెకు ఉన్న వారికి మరియు సదరు బ్యాంకునకు మధ్య లీజు అగ్రీమెంట్లు ఏమియూ లేవని గమనించగలరు.

contd.....

District Co-op. Central Bank Ltd P.B. No. 30 KAKINADA

6. సదరు షెడ్యూల్డ్ ఆస్తిపై పన్నులు, కరెంటు చార్జీలు మొదలైన బకాయిలు ఏమియూ లేవు.

7. వేలమునకు ఉంచిన స్థిరాస్తిని మరియు సంబంధిత డాక్యుమెంట్లను వేలములో పాల్గొనదలచినవారు స్వయంగా తనిఖీ చేసుకొను బాధ్యత పాటదారులపై కలదు. సదరు స్థిరాస్తిపై ఎన్కుమ్బ్రన్సస్(Encumbrances), టైటిల్, క్లెయిమ్స్/హక్కులు/బకాయిలు/విస్తీర్ణం/హద్దులు మొదలైన విషయములకు సంబంధించి సొంత విచారణ చేసుకొని సదరు విషయములలో సంతృప్తి చెందిన తరువాతే వేలములో పాల్గొనవలెను. (స్థిరాస్తి తనిఖీ మరియు డాక్యుమెంట్ల వెరిఫికేషన్ కొరకు శ్రీ ఎ.వి.హనుమంతరావు, బ్యాంకు యొక్క నోడల్ ఆఫీసర్-ఫోన్: 8985244536 వారిని బ్యాంకు పనివేళలలో సంప్రదించగలరు).

8. వేలము నిమిత్తం ఆస్తి రిజర్వు ధర రూ.3,00,00,000/- లుగా (రూపాయలు మూడు కోట్లు మాత్రమే), ధరావత్తు రూ.10,00,000/- లుగా (రూపాయలు పది లక్షలు మాత్రమే) మరియు బిడ్ పెంపుదల రూ.1,00,000/- లుగా (రూపాయలు ఒక లక్ష మాత్రమే) నిర్ణయించబడినది.

9. వేలము దరఖాస్తులను ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలో గల జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి., కాకినాడ యొక్క 52 బ్రాంచి కార్యాలయాలలో ఏ బ్రాంచి నుండి అయినా పొందవచ్చును.

10. పాటలో పోల్గొను వారు వారికొరకే స్వయంగా పాడుతున్నారా లేదా ఇతరులకు ఏజెంట్లుగా పాడుతున్నారా అన్న విషయము ముందుగా ఆదీకృత అధికారి వారికి తెలియపరచవలెను. ఇతరులకు ఏజెంట్లుగా పాడదలచిన వారు ఏజెంటుగా నియమించిన వారి సంతకము గల వ్రాత మూలకమగు అధికారమిచ్చు పత్రము ఆదీకృత అధికారి వారికి దాఖలు చేయవలెను. వేలములో ఆస్తిని ఎవరి పేరున పాడితే వారిపేరునే పాట ఆమోదించబడును.

11. వేలముపాటలో పాల్గొనువారి మరియు కొనుగోలుదారు యొక్క PAN మరియు AADHAAR నకలు ప్రతులు (సంతకం చేసినవి-self attested) వేలము దరఖాస్తునకు జతపరచవలెను. సదరు PAN మరియు AADHAAR ల ఒరిజినల్ కాపీలను ఆదీకృత అధికారి తనిఖీ నిమిత్తం దరఖాస్తు సమర్పించు సమయంలో చూపవలెను.

12. ది.22.01.2024 తేదీ ఉదయం 10 గంటల నుండి జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి., కాకినాడ యొక్క ప్రధాన కార్యాలయం, 4వ అంతస్తు-మీటింగు హాలు, నాగమల్లి తోట జంక్షన్, కాకినాడ – 533003 నందు డిప్యూటీ రిజిస్ట్రార్/ఆదీకృత అధికారిచే సదరు ఆస్తి బహిరంగ వేలము నిర్వహించబడును.

contd.....

13. వేలము పాటలో పోల్గొను వారు ధరావత్తు సొమ్ము రూ.10 లక్షలను "the District Cooperative Central Bank Ltd., Kakinada" పేరున డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా మాత్రమే చెల్లించి, సదరు డిమాండ్ డ్రాఫ్ట్‌ను పూర్తిచేసిన వేలము దరఖాస్తుతో పాటుగా వేలం తేదీనాడు ఉదయం 10 గం. నుండి మధ్యాహ్నం 12 గం. లోగా ఆదీకృత అధికారికి అందచేసి రసీదు పొందిన పిమ్మట మాత్రమే వేలములో పాల్గొనవలెను. ధరావత్తు చెల్లించిన పాటదారుల సమక్షంలో సదరు స్థిరాస్తి బహిరంగ వేలము అదేరోజు మధ్యాహ్నం 12 గం.లకు ప్రారంభమగును.

14. వేలము పాట ఖరారు అయిన పిదప కొనుగోలు పాటదారుడు పాట మొత్తములో 15% సొమ్మును (చెల్లించిన ధరావత్తు మినహా), వేలము పాట మరుసటి రోజు బ్యాంకు పనివేళలు ముగిసేలోగా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి., కాకినాడనకు చెల్లించవలెను. మిగిలిన 85% సొమ్మును వేలము తేదీ నుండి 15 బ్యాంకు పనిదినములలోగా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి., కాకినాడనకు చెల్లించవలెను. అట్లు ఏ మొత్తమునూ అనగా 15% సొమ్ముగాని లేదా 85% సొమ్ముగాని సదరు నియమిత సమయములోగా చెల్లించనియెడల సదరు వేలము రద్దు చేయబడును మరియు ధరావత్తు తిరిగి చెల్లించబడదు/రిఫండ్ ఇవ్వబడదు.

15. స్థిరాస్తి రిజిస్ట్రేషన్ కు సంబంధించి కొనుగోలు పాట సొమ్ము మొత్తం(Auction Purchase Amount) పై తగిన స్టాంపు డ్యూటీ/ఇతర రిజిస్ట్రేషన్ రుసుములు/ఖర్చులు/పన్నులు/ప్రస్తుతము మరియు భవిష్యత్తులో ఉత్పన్నమయ్యే ఏవిధమైన పన్నులు/రుసుములు మొదలైనవాటన్నిటినీ కొనుగోలు పాటదారుడే పూర్తిగా భరించవలయును. అంతేకాకుండా ఈ వ్యవహారములో రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వం వారి సంబంధిత చట్ట నిబంధనల ప్రకారము వర్తించే పన్నులు/రుసుములు మొదలైనవాటన్నిటినీ కొనుగోలు పాటదారుడే పూర్తిగా భరించవలయును.

16. వేలములో సరైన ధర రానియెడల లేదా ఇతర ఏ కారణంగానైనా లేదా ఏదేని కారణం తెలుపకుండానే సదరు వేలమును వాయిదా వేయుటకు గాని లేదా రద్దు చేయుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారము మరియు సంపూర్ణ హక్కు కలదు.

contd.....

17. ఈ ఆదీకృత అధికారి వేలము నోటిఫికేషన్ ఇచ్చుటకు మరియు వేలము నిర్వహించుటకు మాత్రమే ఆథరైజ్ చేయబడెను. కావున సదరు ఆస్తి వేలము ద్వారా కొనుగోలుకు సంబందించిన చెల్లింపులు/రిజిస్ట్రేషన్/క్లెయిమ్స్/రైట్స్/బకాయిలు మరియు ఏ ఇతర విషయములలోనూ ఏ విధంగానూ ప్రభుత్వము గాని ఆదీకృత అధికారి గాని బాధ్యులుకారని గమనింగలరు. కావున, సదరు ఆస్తి వేలము ద్వారా కొనుగోలుకు సంబంధించి ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుటకు మరియు సదరాస్తికి సంబందించిన ఇతర ఏ విషయంలోనైనా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి., కాకినాడ యొక్క ముఖ్య కార్యనిర్వహణాధికారి వారిని సంప్రదించవలెను.

18. సదరు పై షరతులకు లోబడే వేలముపాటలో పాల్గొనవలయును.

తేదీ: 04.01.2024,

స్తలం: కాకినాడ.

sd/-అధీకృత అధికారి,

డి.సి.సి.బ్యాంకు లి., కాకినాడ.

// By order //

04/1/24

Sale Officer

## అక్నాలెడ్జ్‌మెంట్

అధీకృత అధికారి, డి.సి.సి.బ్యాంకు లి., కాకినాడ యొక్క ది.04.01.2024 తేదీ వేలము నోటిఫికేషన్ ప్రకారము జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి., కాకినాడ యొక్క షెడ్యుల్డ్ స్థిరాస్తిని బహిరంగ వేలము ద్వారా అమ్ముటకు పొందుపరచబడిన పై షరతుల నకలు నాకు ముట్టినది.

సంతకం

పేరు:

తండ్రి / భర్త పేరు: